


# కెరటం న్యూస్

(సామాన్యుడి ఆయుధం)




Published from.. Hyderabad, Khammam, Warangal, Nalgonda

సంపుటి : 05 సంచిక : 73 | మంగళవారం 14 ఏప్రిల్ 2026 | ఎడిటర్ : వనం నాగయ్య | పేజీలు : 4 ఫోన్ : 9441877695

## ఏపీలో మున్సిపల్ ఎన్నికల నగారా

### 3,942కు చేరనున్న వార్డుల సంఖ్య!




**న్యూస్ డెస్క్, 13 ఏప్రిల్ (కెరటం న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌లో పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు రంగం సిద్ధమైంది. రాష్ట్రంలోని 87 మున్సిపాలిటీలు, 13 కార్పొరేషన్లలో వార్డుల పునర్విభజన ప్రక్రియను ప్రభుత్వం అధికారికంగా ప్రారంభించింది. ఈ ప్రక్రియ ముగిసిన వెంటనే ఎన్నికల నిర్వహణకు వెళ్లాలని రాష్ట్ర ఎన్నికల సంఘం భావిస్తోంది. ప్రస్తుతం ఆయా మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో కలిపి మొత్తం 3,206 వార్డులు, డివిజన్లు ఉన్నాయి. 2011 జనాభా లెక్కల ప్రకారం పునర్విభజన చేపడుతుండటంతో కొత్తగా మరో 736 వార్డులు పెరిగే అవకాశం ఉంది. దీంతో మొత్తం వార్డుల సంఖ్య 3,942కు చేరుకోనుంది. పెరిగిన జనాభాకు అనుగుణంగా వార్డుల సరిహద్దులను మార్చడం, ఓటర్ల సంఖ్యను సమతుల్యం చేయడంపై అధికారులు దృష్టి సారించారు.

## 21 శతాబ్దం మహిళలదే

### మహిళా రిజర్వేషన్ బిల్లుపై మోడీ సంచలన వ్యాఖ్యలు





**న్యూస్ డెస్క్, 13 ఏప్రిల్ (కెరటం న్యూస్):** 1వ శతాబ్దం మహిళలదే అని, మహిళలు ముందుండి అభివృద్ధిని నడిపిస్తారని ఆశిస్తున్నట్లు ప్రధాని నరేంద్ర మోడీ పేర్కొన్నారు. మహిళా సాధికారిత లక్ష్యంగా తమ ప్రభుత్వం ముందుకు వెళ్తోందని చెప్పారు. ఇవాళ ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్?లో నారీ శక్తి వందన్ కార్యక్రమం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన మోడీ ఈ సందర్భంగా మాట్లాడుతూఅభివృద్ధి ప్రయాణంలో అతి పెద్ద నిర్ణయం తీసుకోబోతున్నామని 21వ శతాబ్ధంలో ఇది కీలక నిర్ణయం అన్నారు. కొత్త చరిత్ర లిఖించేందుకు చేరువలో ఉన్నామన్నారు. చట్టసభలో మహిళలకు రిజర్వేషన్ల కోసం పార్లమెంట్ ప్రత్యేకంగా సమావేశం కాబోతోందని, మహిళా రిజర్వేషన్ బిల్లుకు 2023 నుంచి అన్ని పక్షాలు మద్దతు ఇస్తున్నాయన్నారు.

## తెలంగాణ టెట్ నోటిఫికేషన్ విడుదల




## బీజేపీకి లాభం కోసం దేశానికి నష్టం వద్దు..

### డిలిమిటేషన్ పై మోడీకి రేవంత్ రెడ్డి ట్వీట్




## తెలంగాణకు వడగాల్పుల హెచ్చరిక

### వారం రోజులు హీట్‌వేవ్ హెచ్చరిక

- ➪ తెలంగాణలో మండుతున్న ఎండలు
- ➪ రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు
- ➪ భానుడు విరుచుకుపడుతున్న వేడి
- ➪ 45 డిగ్రీలకు చేరే ఉష్ణోగ్రతలు
- ➪ ఉత్తర తెలంగాణలో తీవ్ర ఎండలు
- ➪ దక్షిణ జిల్లాల్లో కూడా వేడి పెరుగుతోంది
- ➪ మధ్యాహ్నం బయటకు రావొద్దు సూచన
- ➪ హైదరాబాద్‌లో హీట్ ఐలాండ్ ప్రభావం
- ➪ ప్రజలకు ఆరోగ్య శాఖ హెచ్చరికలు



**న్యూస్ డెస్క్, 13 ఏప్రిల్ (కెరటం న్యూస్):** తెలంగాణలో భానుడు భగ్గుమంటున్నాడు. చాలా ప్రాంతాల్లో రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఉదయం 8 తర్వాత కాలు బయట పెట్టాలంటే భయపడాల్సిన పరిస్థితి. ఉదయం 10 తర్వాత రాష్ట్రంలోని చాలా పట్టణాల్లో రోడ్లు నిర్మానుష్యంగా మారుతున్నాయి. తీవ్ర ఎండలతో పాటు భరించలేని ఉక్కపోతతో ప్రజలు అల్లాడిపోతున్నారు. వేసవి కాలం గరిష్ఠ స్థాయికి చేరుకోవడంతో రానున్న వారం రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా టార్చర్ హీట్‌వేవ్ కొనసాగుతుందని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 3 నుంచి 5 డిగ్రీలు అదనంగా నమోదవుతుండగా.. రానున్న వారం రోజులు మునుపెన్నడూ లేని విధంగా గరిష్ఠ స్థాయికి ఉష్ణోగ్రతలు చేరుకుంటాయని తెలంగాణ వెదర్ మ్యాన్ హెచ్చరిస్తున్నారు.

ముఖ్యంగా ఉత్తర తెలంగాణ, సరిహద్దు జిల్లాలైన ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, మంచిర్యాల, కరీంనగర్, భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో ఎండల తీవ్రత ఎక్కువగా ఉంటుందని చెబుతున్నారు. అలాగే దక్షిణ తెలంగాణ జిల్లాలు నల్గొండ, సూర్యాపేట, గద్వాల జిల్లాల్లో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయని అంటున్నారు. ఈ జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 42 నుంచి 45 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదయ్యే ఛాన్స్ ఉందని హెచ్చరిస్తున్నారు. ఆయా జిల్లాల్లో మధ్యాహ్నం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు బయటకు రావటం మంచిది కాదని చెబుతున్నారు. హీట్ వేవ్స్ తీవ్రత కారణంగా శరీర ఉష్ణోగ్రతను అకస్మాత్తుగా పెరిగే ప్రమాదం ఉందని జాగ్రత్తగా ఉండాలని అంటున్నారు.

హైదరాబాద్‌లో కూడా పరిస్థితి ఆందోళనకరంగానే ఉందని చెబుతున్నారు. కాంక్రీట్ భవనాలు, వాహనాల రద్దీ వల్ల నగరంలో హీట్ ఐలాండ్ ఎఫెక్ట్ కనిపిస్తోందని అంటున్నారు. వచ్చే వారం రోజుల పాటు నగరంలో వరుసగా 40 నుంచి 42 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదవుతాయని అంచనా వేస్తున్నారు. నగరవాసులు తప్పనిసరి పరిస్థితుల్లో తప్ప మధ్యాహ్నం వేళ బయటకు రావొద్దని వాతావరణ శాఖ సూచించింది. ఇతర జిల్లాల్లో కూడా సగటు ఉష్ణోగ్రతలు 41 నుంచి 43 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదవుతాయని హెచ్చరిస్తున్నారు.

మిగతాది 2 లో..

## ఏపీలో మున్సిపల్ ఎన్నికల నగారా

### 3,942కు చేరనున్న వార్డుల సంఖ్య!



**న్యూస్ డెస్క్, 13 ఏప్రిల్ (కెరటం న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌లో పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు రంగం సిద్ధమైంది. రాష్ట్రంలోని 87 మున్సిపాలిటీలు, 13 కార్పొరేషన్లలో వార్డుల పునర్విభజన ప్రక్రియను ప్రభుత్వం అధికారికంగా ప్రారంభించింది. ఈ ప్రక్రియ ముగిసిన వెంటనే ఎన్నికల నిర్వహణకు వెళ్లాలని రాష్ట్ర ఎన్నికల సంఘం భావిస్తోంది. ప్రస్తుతం ఆయా మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో కలిపి మొత్తం 3,206 వార్డులు, డివిజన్లు ఉన్నాయి. 2011 జనాభా లెక్కల ప్రకారం పునర్విభజన చేపడుతుండటంతో కొత్తగా మరో 736 వార్డులు పెరిగే అవకాశం ఉంది. దీంతో మొత్తం వార్డుల సంఖ్య 3,942కు చేరుకోనుంది. పెరిగిన జనాభాకు అనుగుణంగా వార్డుల సరిహద్దులను మార్చడం, ఓటర్ల సంఖ్యను సమతుల్యం చేయడంపై అధికారులు దృష్టి సారించారు.

## 21 శతాబ్దం మహిళలదే

### మహిళా రిజర్వేషన్ బిల్లుపై మోడీ సంచలన వ్యాఖ్యలు




**న్యూస్ డెస్క్, 13 ఏప్రిల్ (కెరటం న్యూస్):** 1వ శతాబ్దం మహిళలదే అని, మహిళలు ముందుండి అభివృద్ధిని నడిపిస్తారని ఆశిస్తున్నట్లు ప్రధాని నరేంద్ర మోడీ పేర్కొన్నారు. మహిళా సాధికారిత లక్ష్యంగా తమ ప్రభుత్వం ముందుకు వెళ్తోందని చెప్పారు. ఇవాళ ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్?లో నారీ శక్తి వందన్ కార్యక్రమం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన మోడీ ఈ సందర్భంగా మాట్లాడుతూఅభివృద్ధి ప్రయాణంలో అతి పెద్ద నిర్ణయం తీసుకోబోతున్నామని 21వ శతాబ్ధంలో ఇది కీలక నిర్ణయం అన్నారు. కొత్త చరిత్ర లిఖించేందుకు చేరువలో ఉన్నామన్నారు. చట్టసభలో మహిళలకు రిజర్వేషన్ల కోసం పార్లమెంట్ ప్రత్యేకంగా సమావేశం కాబోతోందని, మహిళా రిజర్వేషన్ బిల్లుకు 2023 నుంచి అన్ని పక్షాలు మద్దతు ఇస్తున్నాయన్నారు.

కెరటం న్యూస్ (సామాన్యుడి ఆయుధం)

మంగళవారం 14 ఏప్రిల్ 2026

# తెలంగాణ టెట్ నోటిఫికేషన్ విడుదల

**న్యూస్ డెస్క్, 13 ఏప్రిల్ (కెరటం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ ఉపాధ్యాయ అభ్యర్థులకు విద్యాశాఖ నుంచి గుడ్ న్యూస్ అందింది. రాష్ట్రంలో టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్) నిర్వహణకు ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. తాజా షెడ్యూల్ ప్రకారం, ఈ నెల 15వ తేదీ నుండి 30వ తేదీ వరకు అభ్యర్థుల నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులను స్వీకరించనున్నారు. ఈ ఏడాదిలో ఇది రెండో టెట్ నోటిఫికేషన్ కావడంతో, డీఎస్సీ కోసం సిద్ధమవుతున్న వేలాది మంది అభ్యర్థులకు ఇది ఒక అద్భుతమైన అవకాశం గా మారనుంది.


Government of Telangana, Department of School Education
Telangana Teacher Eligibility Test (TGTET-June-2026)

PRESS NOTE TO BE ISSUED AS A NEWS ITEM

Rc.No. 222/TGTET-June-2026/2026 Dt.13.04.2026

All candidates intending to appear for the Telangana Teacher Eligibility Test are informed that notification inviting applications from eligible candidates shall be published on 14.04.2026 for conduct of Telangana Teacher Eligibility Test - TGTET-June-2026 to be conducted in the state in online mode as Computer Based Test between 15.06.2026 and 30.06.2026. Interested candidates can download the Information Bulletin and detailed Notification from the website https://schooledu.telangana.gov.in from 15.04.2026 onwards. Candidates can submit their application Online from 15.04.2026 to 30.04.2026 at https://schooledu.telangana.gov.in.

Dr E Naveen Nicolas, I.A.S
Director, School Education &
Chairperson, TGTET

తక్కువ సమయం ఉన్నందున అభ్యర్థులు అప్రమత్తమై దరఖాస్తు ప్రక్రియను త్వరగా పూర్తి చేసుకోవాలని అధికారులు సూచించారు. దరఖాస్తుల స్వీకరణ అనంతరం, జూన్ నెలలో టెట్ పరీక్షలను నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. పరీక్షా కేంద్రాల ఎంపిక, హాల్ టికెట్ల జారీ, ఇతర సాంకేతిక అంశాలపై విద్యాశాఖ ఇప్పటికే కసరత్తు ప్రారంభించింది. దీంతో అభ్యర్థులు సిలబస్‌ను సరిచూసుకుని, జూన్‌లో జరిగే పరీక్షలకు సిద్ధం కావాలని విద్యా నిపుణులు సూచిస్తున్నారు.

దరఖాస్తు గడువు – ఫీజు వివరాలు

టెట్ 2026కి అభ్యర్థులు తమ దరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారా మాత్రమే సమర్పించాల్సి ఉంటుంది. ఏప్రిల్ 15 నుంచి ఏప్రిల్ 30 వరకు అవకాశం కల్పించారు. ఈ పరీక్షలకు ఒక్క పేపర్‌కు బీసీ/ఓసీ అభ్యర్థులకు 750, ఎస్సి/ఎస్టి/పిఎచ్ అభ్యర్థులకు 700. రెండు పేపర్లకు బీసీ/ఓసీ అభ్యర్థులకు 1000, ఎస్సి/ఎస్టి/పిఎచ్ అభ్యర్థులకు 950 రూపాయలకు చెల్లించాల్సి ఉంటుంది.

పరీక్షల షెడ్యూల్– అర్హత మార్కులు

టెట్ పరీక్షలను జూన్ 15 నుండి జూన్ 30, 2026 మధ్య కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సీబీటీ) విధానంలో నిర్వహించనున్నారు. అభ్యర్థులు జూన్ 09 నుండి తమ హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఇక ఈ పరీక్షలో ఉత్తీర్ణత సాధించాలంటే జనరల్/ఈ డబ్ల్యూఎస్ అభ్యర్థులకు 60%, బీసీ అభ్యర్థులకు 50%, ఎస్సి/ఎస్టి/పిఎచ్ అభ్యర్థులకు 40% అంతకంటే ఎక్కువ మార్కులు రావడం తప్పనిసరి. ఈ పరీక్షా ఫలితాలను జూలై 28 నుండి 31 మధ్య విడుదల చేసేందుకు విద్యాశాఖ ప్రణాళికలు సిద్ధం చేసింది. అభ్యర్థులు పూర్తి వివరాల కోసం అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించాలని అధికారులు కోరుతున్నారు.

# లాలూ ప్రసాద్ యాదవ్‌కు సుప్రీంకోర్టులో నిరాశ



**న్యూస్ డెస్క్, 13 ఏప్రిల్ (కెరటం న్యూస్):** ఆర్‌జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ సుప్రీంకోర్టులో నిరాశ మిగిలింది. ల్యాండ్–ఫర్–జాబ్స్ స్కామ్‌కు సంబంధించి తనపై, తన కుటుంబ సభ్యులపై నమోదైన ఎఫ్ఐఆర్, తదుపరి చర్యలను కొట్టివేయాలని కోరుతూ దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. జస్టిస్ ఎం.ఎం. సుందరేష్, జస్టిస్ ఎన్. కోటేశ్వర్ సింగ్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు తీర్పునిస్తూ, కేసు విచారణను నిలిపివేయలేమని స్పష్టం చేసింది. అయితే, అనారోగ్య కారణాల దృష్ట్యా విచారణ సమయంలో లాలూ ప్రసాద్ యాదవ్ వ్యక్తిగతంగా ట్రయల్ కోర్టుకు హాజరు కావాల్సిన అవసరం లేదని ధర్మాసనం వెసులుబాటు కల్పించింది.

ట్రయల్ కోర్టుకే నిర్ణయాధికారం..

కేసులోని మెరిట్స్‌ను పరిశీలించే అధికారాన్ని సుప్రీంకోర్టు ట్రయల్ కోర్టుకే వదిలేసింది. చట్టప్రకారం విచారణ కొనసాగించవచ్చని పేర్కొంది. రైల్వే శాఖ మంత్రిగా ఉన్న సమయంలో ఉద్యోగాల కోసం అభ్యర్థుల నుంచి తక్కువ ధరకు భూములను తన కుటుంబ సభ్యుల పేరిట లాలూ ప్రసాద్ రాయించుకున్నారని ఈ కేసులో ప్రధాన ఆరోపణ. ఈ వ్యవహారంలో ఇప్పటికే ఈడీ, సీబీఐ దర్యాప్తు చేస్తున్నాయి. సుప్రీంకోర్టు తాజా నిర్ణయంతో లాలూ కుటుంబానికి ఈ కేసులో న్యాయ పరమైన చిక్కులు మరింత కొనసాగనున్నాయి.

# ఏపీలో మున్సిపల్ ఎన్నికల నగారా 3,942కు చేరనున్న వార్డుల సంఖ్య!




**న్యూస్ డెస్క్, 13 ఏప్రిల్ (కెరటం న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌లో పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు రంగం సిద్ధమైంది. రాష్ట్రంలోని 87 మున్సిపాలిటీలు, 13 కార్పొరేషన్లలో వార్డుల పునర్విభజన ప్రక్రియను ప్రభుత్వం అధికారికంగా ప్రారంభించింది. ఈ ప్రక్రియ ముగిసిన వెంటనే ఎన్నికల నిర్వహణకు వెళ్లాలని రాష్ట్ర ఎన్నికల సంఘం భావిస్తోంది. ప్రస్తుతం ఆయా మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో కలిపి మొత్తం 3,206 వార్డులు, డివిజన్లు ఉన్నాయి. 2011 జనాభా లెక్కల ప్రకారం పునర్విభజన చేపడుతుండటంతో కొత్తగా మరో 736 వార్డులు పెరిగే అవకాశం ఉంది. దీంతో మొత్తం వార్డుల సంఖ్య 3,942కు చేరుకోనుంది. పెరిగిన జనాభాకు అనుగుణంగా వార్డుల సరిహద్దులను మార్చడం, ఓటర్ల సంఖ్యను సమతుల్యం చేయడంపై అధికారులు దృష్టి సారించారు.

ఆగస్టు, సెప్టెంబర్‌లో ఎన్నికలు..?

డీలిమిటేషన్ ప్రక్రియను వేగంగా పూర్తి చేసి, ఆగస్టు లేదా సెప్టెంబర్ నెలల్లో మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని ఎస్ఈసీ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. వార్డుల విభజన ప్రక్రియ ముగిసిన వెంటనే ఓటర్ల జాబితా తయారీ, రిజర్వేషన్ల ఖరారు వంటి కీలక ఘట్టాలు పూర్తి కానున్నాయి. మరోవైపు, రాష్ట్రంలోని మరో 23 పట్టణ స్థానిక సంస్థలకు సంబంధించి కోర్టుల్లో కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ న్యాయపరమైన చిక్కులు తొలగి, తుది తీర్పు వెలువడిన తర్వాతే ఆయా చోట్ల ఎన్నికల నిర్వహణపై అధికారులు నిర్ణయం తీసుకోనున్నారు. వార్డుల విభజన ప్రక్రియ ప్రారంభం కావడంతో అప్పుడే రాష్ట్రంలో రాజకీయ వేడి మొదలైంది. ప్రధాన పార్టీలన్నీ అభ్యర్థుల ఎంపిక, వార్డుల వారీగా సమీకరణాలపై దృష్టి సారించాయి.

# నాంపల్లి రెడ్ హిల్స్‌లో అగ్నిప్రమాదం



**న్యూస్ డెస్క్, 13 ఏప్రిల్ (కెరటం న్యూస్):** ఓ భవనంలోని మూడవ అంతస్తులో అగ్ని ప్రమాదం చోటు చేసుకున్న ఘటన నాంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.. నాంపల్లి రెడ్ హిల్స్ లోని ఓ భవనంలోని మూడవ అంతస్తులో సోమవారం ఉదయం షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయి. దీంతో స్థానికులు పరుగులు తీశారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకుని ప్రమాద సమయంలో భవనంలో ఉన్న 23 మంది నివాసితులను కాపాడి సురక్షితంగా బయటకు తీసుకు రావడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఏపీ సర్కార్ కీలక నిర్ణయం మంత్రులకు సింగపూర్‌లో ట్రైనింగ్



**న్యూస్ డెస్క్, 13 ఏప్రిల్ (కెరటం న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సుపరిపాలనను బలోపేతం చేయడం, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడం లక్ష్యంగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ పరిపాలనలో ఆధునిక విధానాలు, ఆర్థిక వృద్ధి వ్యూహాలు, ప్రజా సేవల మెరుగుదల వంటి అంశాలపై మంత్రులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో రాష్ట్రానికి చెందిన తొమ్మిది మంది మంత్రుల బృందం ఈ నెల 21 నుంచి 27 వరకు సింగపూర్‌లో పర్యటించనుంది. ఈ పర్యటనలో పాలన, ఆర్థికాభివృద్ధి, నగరాభివృద్ధి, ప్రజా సేవల నిర్వహణ తదితర అంశాలపై నిపుణుల నుంచి శిక్షణ పొందనున్నారు.సింగపూర్ పర్యటనకు వెళ్లనున్న మంత్రుల్లో నారాయణ, అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్, వంగలపూడి అనిత, బీసీ జనార్దన్ రెడ్డి, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ యాదవ్, అనగాని సత్యప్రసాద్, నిమ్మల రామానాయుడు ఉన్నారు. మంత్రులతో పాటు రాష్ట్ర ప్రణాళిక విభాగానికి చెందిన సీనియర్ అధికారులు కూడా ఈ పర్యటనలో పాల్గొననున్నారు. సింగపూర్‌లో శిక్షణ పూర్తి చేసుకుని వచ్చిన అనంతరం, అక్కడ నేర్చుకున్న అంశాలను రాష్ట్రంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు పాలనా వ్యవస్థలోని ఇతర విభాగాలకు అందించేలా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించనున్నారు. 'స్వర్ణాంధ్ర 2047 విజన్' అమలులో భాగంగానే ఈ శిక్షణా పర్యటనకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇచ్చినట్లు తెలుస్తోంది. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా రాష్ట్ర పరిపాలనను తీర్చిదిద్దడం, అంతర్జాతీయ ప్రమాణాల సేవలను అందించడం లక్ష్యంగా ఈ చర్యలు తీసుకుంటున్నట్లు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

# బయోమెట్రిక్ ఓటింగ్‌పై కేంద్రం, ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు నోటీసులు!



**న్యూస్ డెస్క్, 13 ఏప్రిల్ (కెరటం న్యూస్):** దేశవ్యాప్తంగా నకిలీ ఓట్లకు చెక్ పెట్టి, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను పెంచేందుకు రంగం సిద్ధమవుతోంది. ఒక వ్యక్తి ఒకటి కంటే ఎక్కువసార్లు ఓటు వేయకుండా నిరోధించేందుకు బయోమెట్రిక్ వ్యవస్థ ను ప్రవేశపెట్టాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను సోమవారం సుప్రీంకోర్టు విచారణకు స్వీకరించింది. చీఫ్ జస్టిస్ సూర్య కాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీలతో కూడిన ధర్మాసనం ఈ అంశంపై తమ వివరణ ఇవ్వాల్సిందిగా కేంద్ర ప్రభుత్వం, భారత ఎన్నికల సంఘానికి నోటీసులు జారీ చేసింది.

పిటిషనర్ వాదన ఏమిటంటే..?

ప్రస్తుతం ఉన్న సిరా గుర్తు విధానం నకిలీ ఓట్లను పూర్తిగా అరికట్టలేక పోతోందని, ఆధునిక సాంకేతికత అందుబాటులో ఉన్న తరుణంలో వేలిముద్రలు, ఐరిస్ స్కానింగ్ వంటి బయోమెట్రిక్ పద్ధతులను పోలింగ్ స్టేషన్లలో అమలు చేయాలని పిటిషనర్ కోరారు. ఓటు వేయడానికి ముందు ఓటరు బయోమెట్రిక్ వివరాలను ఆధార్, ఇతర డేటాబేస్‌తో సరిపోల్చడం ద్వారా అక్రమాలకు తావులేకుండా చేయవచ్చని పిటిషనర్ కోర్టుకు విన్నవించారు.

కోర్టు ఆదేశాలు..

ఈ ప్రతిపాదనపై ఉన్న సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. బయోమెట్రిక్ వ్యవస్థను అమలు చేయడం వల్ల ఓటర్ల గోప్యతకు కలిగే ముప్పు, మౌలిక సదుపాయాల కల్పన, అయ్యే ఖర్చు వంటి అంశాలపై వివరణ ఇవ్వాలని కేంద్రానికి, ఈసీకి సూచించింది. తదుపరి విచారణను మరికొన్ని వారాలకు వాయిదా వేసింది. ఒకవేళ ఈ వ్యవస్థ అమల్లోకి వస్తే, భారత ఎన్నికల చరిత్రలో ఇది ఒక మైలురాయిగా నిలవనుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనంపై మంత్రి పొన్నం బిగ్ అప్‌డేట్



**న్యూస్ డెస్క్, 13 ఏప్రిల్ (కెరటం న్యూస్):** ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనం, సమ్మె అంశంపై రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. విలీనం అంశం కమిటీ దగ్గర ఉందని, సమ్మె విషయంలో రెండు సమస్యలపై మినహా మిగతా అంశాలపై చర్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. సిబ్బందికి సంబంధించిన అంశాలు పరిష్కరిస్తామని, ప్రేరేపిత సమ్మెలకు వెళ్ళవద్దని ఆర్టీసీ కార్మికులను కోరారు. పెండింగ్ డీఏ ఇచ్చామి పీఆర్సీపై ఆలోచన చేస్తున్నామన్నారు. ఖైరతాబాద్ రవాణా శాఖ కార్యాలయంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అరైవ్ – అలైవ్ కార్యక్రమాలకు సంబంధించిన పోస్టర్ ను అధికారులతో కలిసి మంత్రి విడుదల చేశారు.

ఈనెల 13 నుంచి అరైవ్ – అలైవ్: 13వ తేదీ నుంచి 18వ తేదీ వరకు రోడ్ సేఫ్టీ కోసం పోలీస్, రవాణా శాఖ అరైవ్ – అలైవ్ కార్యక్రమం చేపడుతున్నామని మంత్రి పొన్నం చెప్పారు. రవాణా నిబంధనలు, ప్రమాదాలకు కారణాలు చర్చించి, వాటిని తగ్గించే చర్యలు తీసుకోవడానికి కార్యక్రమం చేపట్టామన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం రవాణా శాఖ చర్యలు తీసుకుంటుందని ట్రాఫిక్ నిబంధనలను కఠినంగా అమలుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. 6 రోజుల్లో అన్ని జిల్లాల్లో శాఖ పరంగా సమీక్షలు చేసుకుంటామని చెప్పారు. ప్రమాదాల నివారణ, ప్రాణ నష్టం లేకుండా చూడటమే కార్యక్రమం లక్ష్యం అని యాక్సిడెంట్ అయిన గంటలో గోల్డెన్ అవర్‌లో బాధితులను ఆస్పత్రిలో చేర్పిస్తే రహవీర్ అవార్డ్ తో సత్కరిస్తున్నామన్నారు.

సంస్కరణలు అమలు:

చెక్ పోస్టులు ఎత్తివేసి సంస్కరణలు తీసుకొచ్చామని పొన్నం చెప్పారు. అన్ని స్కూళ్ళలో విద్యార్థులకు రవాణా నిబంధనలు వివరించేలా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఆర్టీసీలో 30 ఏళ్ల సర్వీసులో ఉండి, ఒక్క యాక్సిడెంట్ కూడా చేయని వారికి సన్మానం చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. రోడ్ సేఫ్టీ సమావేశాలు ప్రతీ జిల్లాలో నిర్వహించాలని ఈ సందర్భంగా ఆదేశించారు.

# తెలంగాణకు వడగాల్పుల హెచ్చరిక

**న్యూస్ డెస్క్, 13 ఏప్రిల్ (కెరటం న్యూస్):** తెలంగాణలో భానుడు భగ్గుమంటున్నాడు. చాలా ప్రాంతాల్లో రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఉదయం 8 తర్వాత కాలు బయట పెట్టాలంటే భయపడాల్సిన పరిస్థితి. ఉదయం 10 తర్వాత రాష్ట్రంలోని చాలా పట్టణాల్లో రోడ్లు నిర్మానుష్యంగా మారుతున్నాయి. తీవ్ర ఎండలతో పాటు భరించలేని ఉక్కపోతతో ప్రజలు అల్లాడిపోతున్నారు. వేసవి కాలం గరిష్ఠ స్థాయికి చేరుకోవడంతో రానున్న వారం రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా టార్చర్ హీట్‌వేవ్ కొనసాగుతుందని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 3 నుంచి 5 డిగ్రీలు అదనంగా నమోదవుతుండగా.. రానున్న వారం రోజులు మునుపెన్నడూ లేని విధంగా గరిష్ఠ స్థాయికి ఉష్ణోగ్రతలు చేరుకుంటాయని తెలంగాణ వెదర్ మ్యాన్ హెచ్చరిస్తున్నారు.

ముఖ్యంగా ఉత్తర తెలంగాణ, సరిహద్దు జిల్లాలైన ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, మంచిర్యాల, కరీంనగర్, భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో ఎండల తీవ్రత ఎక్కువగా ఉంటుందని చెబుతున్నారు. అలాగే దక్షిణ తెలంగాణ జిల్లాలు నల్గొండ, సూర్యాపేట, గద్వాల జిల్లాల్లో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయని అంటున్నారు. ఈ జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 42 నుంచి 45 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదయ్యే ఛాన్స్ ఉందని హెచ్చరిస్తున్నారు. ఆయా జిల్లాల్లో మధ్యాహ్నం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు బయటకు రావటం మంచిది కాదని చెబుతున్నారు. హీట్ వేవ్స్ తీవ్రత కారణంగా శరీర ఉష్ణోగ్రతను అకస్మాత్తుగా పెరిగే ప్రమాదం ఉందని జాగ్రత్తగా ఉండాలని అంటున్నారు.

హైదరాబాద్‌లో కూడా పరిస్థితి ఆందోళనకరంగానే ఉందని చెబుతున్నారు. కాంక్రీట్ భవనాలు, వాహనాల రద్దీ వల్ల నగరంలో హీట్ ఐలాండ్ ఎఫెక్ట్ కనిపిస్తోందని అంటున్నారు. వచ్చే వారం రోజుల పాటు నగరంలో వరుసగా 40 నుంచి 42 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదవుతాయని అంచనా వేస్తున్నారు. నగరవాసులు తప్పనిసరి పరిస్థితుల్లో తప్ప మధ్యాహ్నం వేళ బయటకు రావొద్దని వాతావరణ శాఖ సూచించింది. ఇతర జిల్లాల్లో కూడా సగటు ఉష్ణోగ్రతలు 41 నుంచి 43 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదవుతాయని హెచ్చరిస్తున్నారు.

ఈ జాగ్రత్తలు తీసుకోండి..

తీవ్రమైన ఎండల దృష్ట్యా తెలంగాణ ఆరోగ్య శాఖ ప్రజలకు పలు సూచనలు జారీ చేసింది. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లొద్దు. బయటకు వెళితే.. గొడుగు లేదా టోపీ వంటివి ధరించాలి.

దాహం లేకపోయినా క్రమం తప్పకుండా నీరు తాగుతూ ఉండాలి. మజ్జిగ, కొబ్బరి నీళ్లు, నిమ్మరసం వంటి లిక్విడ్ పదార్థాలు శరీరంలో డీహైడ్రేషన్ రాకుండా కాపాడతాయి.

లేత రంగు కాటన్ దుస్తులు ధరించడం వల్ల శరీరానికి గాలి తగిలి వేడి తగ్గుతుంది.

నూనెలో వేయించిన పదార్థాలు, మసాలాలు ఎక్కువగా ఉన్న ఆహారానికి దూరంగా ఉండాలి. అధిక ప్రోటీన్ ఉండే ఆహారం జీర్ణం కావడానికి ఎక్కువ ఉష్ణాన్ని ఉత్పత్తి చేస్తుంది, కాబట్టి జాగ్రత్తగా ఉండాలి.

చిన్నపిల్లలు, గర్భిణీలు, వృద్ధులు ఎండల పట్ల అత్యంత జాగ్రత్తగా ఉండాలి. అస్వస్థతగా అనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలి.

# కేసీఆర్‌కు మంత్రి సీతక్క లీగల్ నోటీసులు

**న్యూస్ డెస్క్, 13 ఏప్రిల్ (కెరటం న్యూస్):** తెలంగాణలో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య రాజకీయ యుద్ధం తారాస్థాయికి చేరింది. రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క.. మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు లీగల్ నోటీసులు పంపడం ఇప్పుడు స్టేట్ పాలిటిక్స్‌లో సంచలనంగా మారింది. అయితే, అంగన్‌వాడీ టీచర్ల కోసం ప్రభుత్వం కొనుగోలు చేసిన మొబైల్ ఫోన్ల విషయంలో భారీగా అవినీతి జరిగిందని బీఆర్ఎస్ సోషల్ మీడియా విభాగం గత కొన్ని రోజులుగా ఆరోపణలు చేస్తోంది. తక్కువ ధర ఉన్న ఫోన్లను ఎక్కువ ధరకు కొనుగోలు చేశారని, ఇందులో మంత్రి సీతక్క హస్తం ఉందని పోస్టులు వైరల్ అయ్యాయి.

మంత్రి సీతక్క రియాక్షన్..

తనతో పాటు ప్రభుత్వంపై బీఆర్ఎస్ శ్రేణులు చేస్తున్న అసత్య ప్రచారాన్ని మంత్రి సీతక్క తీవ్రంగా పరిగణించారు. ఎలాంటి ఆధారాలు లేకుండా తన వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారని మండిపడ్డారు. ఈ ఆరోపణలకు బాధ్యత వహిస్తూ బీఆర్ఎస్ పార్టీ అధినేతగా కేసీఆర్‌కు ఆమె లీగల్ నోటీసులు పంపారు. అవాస్తవ ప్రచారం చేసినందుకు సోషల్ మీడియాలో 48 గంటల్లో పెట్టిన పోస్టులు తొలగించి క్షమాపణ చెప్పాలని.. లేని పక్షంలో చట్టపరమైన చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందని నోటీసులలో పేర్కొన్నట్లు సమాచారం. ప్రభుత్వ కొనుగోళ్లు అన్నీ పారదర్శకంగా జరుగుతున్నాయని, బీఆర్ఎస్ నాయకులు ఓటమిని జీర్ణించుకోలేక ఇలాంటి చిల్లర ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ శ్రేణులు విమర్శిస్తున్నాయి. ఈ నోటీసులపై బీఆర్ఎస్ అధినేత, పార్టీ వర్గాలు ఎలా స్పందిస్తాయో వేచి చూడాల్సిందే మరి.

# 21 శతాబ్దం మహిళలదే.. మహిళా రిజర్వేషన్ బిల్లుపై మోడీ సంచలన వ్యాఖ్యలు

**న్యూస్ డెస్క్, 13 ఏప్రిల్ (కెరటం న్యూస్):** 21వ శతాబ్దం మహిళలదే అని, మహిళలు ముందుండి అభివృద్ధిని నడిపిస్తారని ఆశిస్తున్నట్లు ప్రధాని నరేంద్ర మోడీ పేర్కొన్నారు. మహిళా సాధికారిత లక్ష్యంగా తమ ప్రభుత్వం ముందుకు వెళ్తోందని చెప్పారు.సోమవారం ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో నారీ శక్తి వందన్ కార్యక్రమం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన మోడీ ఈ సందర్భంగా మాట్లాడుతూఅభివృద్ధి ప్రయాణంలో అతి పెద్ద నిర్ణయం తీసుకోబోతున్నామని 21వ శతాబ్ధంలో ఇది కీలక నిర్ణయం అన్నారు. కొత్త చరిత్ర లిఖించేందుకు చేరువలో ఉన్నామన్నారు. చట్టసభలో మహిళలకు రిజర్వేషన్ల కోసం పార్లమెంట్ ప్రత్యేకంగా సమావేశం కాబోతోందని, మహిళా రిజర్వేషన్ బిల్లుకు 2023 నుంచి అన్ని పక్షాలు మద్దతు ఇస్తున్నాయన్నారు.

2029లోగా మహిళా రిజర్వేషన్లు:

కేంద్రం తీసుకునే ఈ నిర్ణయం మహిళలకు అంకితం చేస్తున్నామని మోడీ చెప్పారు. స్వప్నాల సాకారంతో పాటు భవిష్యత్ సంకల్పాలను నెరవేరుస్తుందని, భారత ప్రజాస్వామ్యాన్ని మహిళలు మరింత బలోపేతం చేస్తారన్నారు. సామాజిక న్యాయం కేవలం పురుషుల వల్ల మాత్రమే కాదన్నారు. మహిళా బిల్లుపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోందని ఈ నెల 16 నుంచి ఈ బిల్లుపై పార్లమెంట్ చర్చిస్తుందన్నారు. 2029 లోగా మహిళా రిజర్వేషన్ల బిల్లును అమలు చేయాలన్నారు. దేశాభివృద్ధిలో మహిళలది కీలక పాత్ర అని సామాజిక న్యాయం ఇప్పుడు కేవలం నినాదం కాదన్నారు. మహిళల కలలకు రెక్కలు తొడుగుతున్నాం. దేశంలో రాష్ట్రపతి, ఆర్థిక మంత్రి వంటి పదవుల్లో మహిళలు ఉన్నారు.

# బీజేపీకి లాభం కోసం దేశానికి నష్టం వద్దు.. డిలిమిటేషన్ పై మోడీకి రేవంత్ రెడ్డి ట్వీట్

**న్యూస్ డెస్క్, 13 ఏప్రిల్ (కెరటం న్యూస్):** డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలతో పాటు చిన్న రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని ఈ నిర్ణయంతో బీజేపీకి తాత్కాలికంగా లాభం జరగవచ్చు కానీ కానీ దీర్ఘకాలంలో దేశానికి నష్టం అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ మేరకు డీలిమిటేషన్ విషయంలో ప్రధాని నరేంద్ర మోడీకి ఆయన ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. మహిళా రిజర్వేషన్లు, డిలిమిటేషన్ వేర్వేరు అంశాలని, మహిళా కోటాను వెంటనే అమలు చేస్తే స్వాగతిస్తాం. కానీ మహిళా రిజర్వేషన్లను ఒక ముసుగుగా ఉపయోగించి జనాభా ఆధారితంగా లోక్‌సభ స్థానాల డిలిమిటేషన్‌ను ముందుకు తీసుకురావడం సరికాదన్నారు.

పార్టీ కంటే జాతీయ ప్రయోజనం ముఖ్యం:

పార్టీ ప్రయోజనాల కంటే జాతీయ ప్రయోజనం ముఖ్యం అని డిలిమిటేషన్‌కు ప్రత్యామ్నాయ మార్గాలు ఆలోచించాలన్నారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనపై జాతీయ ఏకాభిప్రాయం అవసరం అని ఈ విషయంలో అన్ని పార్టీలతో చర్చించాలని సూచించారు. ప్రత్యామ్నాయ నమూనాలను సైతం రేవంత్ రెడ్డి షేర్ చేశారు. డిలిమిటేషన్ కు జీఎస్టీపీ (రాష్ట్ర స్థూల ఉత్పత్తి) ఫార్ములాను సూచించారు. ప్రగతిశీల రాష్ట్రాలకు పొలిటికల్ డివిడెంట్ దక్కాలని 50–50 గ్రోత్ ఫార్ములాను సూచించారు.

# అణగారిన వర్గాల అభివృద్ధికి పాటు పడాలి

## జిల్లా గ్రీవెన్స్ లో కెవిపిఎస్ వినతి



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** జిల్లా కేంద్రంలో శిథిలావస్థలో ఉన్న అంబేద్కర్ భవన్ ను పూర్తిగా డిస్మెంటల్ చేసి అధునాతన భవనాన్ని నిర్మించాలని, జిల్లాలో దళితులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లో జరిగిన గ్రీవెన్స్ లో కెవిపిఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డికి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ జిల్లాలో దళితులు అనేక సమస్యలతో కనీస అభివృద్ధికి కూడా నోచుకోవడం లేదని, బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో ఎస్సీల అభివృద్ధి కోసం హక్కులు పొందుపర్చినప్పటికీ వాటిని పాలకులు చిత్తశుద్ధితో అమలు చేయకపోవడంతో నేటికీ ఎస్సీలు అభివృద్ధి చెందలేదని, విద్యా, వైద్యం, ఉపాధి అవకాశాలు లేక రాజ్యాంగ ఫలాలు అందక దళితులు అనేక అవస్థలు పడుతున్నారని, మహనీయుల స్పూర్తితో అణగారిన వర్గాల అభివృద్ధికి కృషి చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు చదువుతున్న సంక్షేమ హాస్టళ్లను, బెస్ట్ అవైలబుల్ స్కీమ్ విద్యా సంస్థలను నిర్వీర్యం చేసే విధానాలు వెంటనే మానుకొని, వాటి అభివృద్ధికి నిధులను పెంచి, పెండింగ్ లో ఉన్న మెస్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, ప్రతి ప్రైవేటు విద్యాసంస్థలల్లో విద్యా హక్కు చట్టం ప్రకారం 25% సీట్లను ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు కేటాయించి ఉచిత విద్యను అందించాలని, జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖకు పర్మినెంట్ డిప్యూటీ డైరెక్టర్ ను మరియు రెగ్యులర్ ఎఎస్ డబ్ల్యూఓ లను తక్షణమే నియమించాలని, జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగ నియామకాలలో జరిగిన అవినీతిపైన సమగ్ర విచారణ చేపట్టి, చర్యలు తీసుకోవాలని, ఎస్సీ అభివృద్ధి శాఖకు చెందిన అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను వేరే ప్రాంతాల్లోకి తరలించకుండా అదే సంస్థల్లోనే విధులు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని, పెండింగ్ లో ఉన్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలను వెంటనే విడుదల చేయాలని, ఎస్సీ స్టడీ సర్కిల్ నిర్వహణ కోసం పక్కా భవనాన్ని జిల్లా కేంద్రంలో వెంటనే నిర్మించాలని, ఎస్సీ కార్పొరేషన్ రుణాలను తక్షణమే అందించాలని, ఎస్సీల అభివృద్ధి కోసం ప్రభుత్వం బడ్జెట్ లో నిధులను పెంచి ఎస్సీల ప్రత్యక్ష అభివృద్ధికి ఖర్చు చేయాలని, చేవెళ్ళ ఎస్సీ డిక్లరేషన్ ను వెంటనే అమలు చేసి ప్రతి ఎస్సీ కుటుంబానికి 12 లక్షల రూపాయల ఇందిరమ్మ అభయహస్తం ఇవ్వాలని, పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ లను, ఫీజు రీయింబర్స్ మెంట్లను తక్షణమే విడుదల చేయాలని, ఏప్రిల్ నెల మహనీయుల మాసంలో ప్రభుత్వం సాంస్కృతిక సారథులతో ప్రతి గ్రామంలో చైతన్య సభలను నిర్వహించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా నాయకులు నకరికంటి చిరంజీవి కర్లకుంట నరేష్ చెరుకుపల్లి వీరభద్రం, మర్రి బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

# టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ పర్యటన విజయవంతం చేద్దాం

### జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా నేడు ఉదయం 10.00 గంటలకు ర్యాలీ కోదాడ క్రాస్ రోడ్ నుండి ఎన్టీఆర్ సర్కిల్, శ్రీ శ్రీ సర్కిల్, జెడ్పి సర్కిల్ లోని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూల మాలలు సమర్పించి, అనంతరం సంజీవరెడ్డి భవన్‌లో కార్యక్రమాలు కొనసాగనున్నాయి. సంజీవ రెడ్డి భవన్‌లో జిల్లా కాంగ్రెస్ కమిటీ నూతన పదవీ బాధ్యతల స్వీకార కార్యక్రమం జరుగనుంది. ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కోశాధికారి, కార్యదర్శులు, ఎగ్జిక్యూటివ్ సభ్యులు బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ కార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు,శాసనసభ సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, మట్టా రాగమయి, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ లు తదితరులు హాజరుకానున్నారు. పార్టీ శ్రేణులు సమయానికి విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# తహసిల్దార్లకు శుభాకాంక్షలు తెలిపిన మాల మహానాడు





**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** ఖమ్మం అర్బన్ మండలం తహసీల్దార్ ను, ఖమ్మం రూరల్ మండలం తహసీల్దార్ ను ఖమ్మం జిల్లా మాల మహానాడు నాయకులు. రాష్ట్ర ఉపాధ్యక్షులు దళిత ఉద్యమ నాయకులు గుంతేటి వీరభద్రయ్య అధ్యక్షతన ఖమ్మం అర్బన్ రూరల్ మండలాల తహసీల్దార్ల ను మర్యాదపూర్వ కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శాల్వతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో మాల మహానాడు ఖమ్మం జిల్లా అధ్యక్షులు దాసరి శ్రీను, తెలంగాణ ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షులు మెట్టు వెంకటేశ్వర్లు, కత్రం పుష్ప రాజ్, కరాటే వేణు, చింతమల్ల వెంకటేశ్వర్లు, కొరివి భాస్కర్, ఖమ్మం జిల్లా మాల మహానాడు మీడియా కన్వీనర్ పాగ యోనా తదితరులు అర్బన్ రూరల్ మండలాల తాసిల్దార్లను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# ఘనంగా టీఎస్యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### ఉద్యమ పతాకావిష్కరణ చేసిన గుర్రాల జనార్దన్ రెడ్డి






**మధిర, కెరటం న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ టి ఎస్ యు టి ఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం మధ్యాహ్నం మధిరలోని కామ్రేడ్ వి ఎల్ భవన్ టిఎస్ యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయం నందు ఘనంగా జరిగాయి. మధిర మండల అధ్యక్షుడు బండారు నాగరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రాంతీయ కార్యాలయం కన్వీనర్ ఏ వినోద్ రావు మాట్లాడుతూ, అధ్యయనం అధ్యాపనం సామాజిక స్పృహ లక్ష్యాలతో 1974 ఆగస్టు 10న ఆవిర్భవించిన యుటిఎఫ్ ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో ఉపాధ్యాయుల సంక్షేమం కోసం, విద్యారంగ అభివృద్ధి కోసం కృషి చేసిందని, 2014లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం జరిగి నప్పటినుండి ఏప్రిల్ 13న టీఎస్ యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం జరుపుకుంటున్నామని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా ఉపాధ్యాయుల పక్షాన టీఎస్ యుటిఎఫ్ విద్యారంగ అభివృద్ధి కోసం, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం నికరంగా పోరాటం చేస్తూ సదా ఉపాధ్యాయుల సంక్షేమం కోసం కృషి చేస్తుందని ఆయన అన్నారు. హక్కుల కోసం పోరాడుతూనే బాధ్యతతో పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్తూ, ఉపాధ్యాయులందరూ మరింత అంకితభావంతో పనిచేసి ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అంతకుముందు టీఎస్యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సీనియర్ సభ్యులు, యుపిఎస్ రాయపట్నం నందు ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న గుర్రాల జనార్దన్ రెడ్డి ఉద్యమ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ మధిర మండల ప్రధాన కార్యదర్శి ఇ. వీరయ్య, ప్రాంతీయ కార్యాలయం ట్రెజరర్ మహమ్మద్ రఫీ, ఉపాధ్యక్షులు కాజా సునీత మహిళా కార్యదర్శి డి కవిత, మరియు మండల ట్రెజరర్ బి చెన్నయ్య, కార్యదర్శిలు లంక నాగేశ్వరరావు, దారిశెట్టి మహేంద్ర కుమార్, పఠాన్ బాజీ ఖాన్, సీనియర్ నాయకులు ఎం విజయకుమార్, సుదర్శనం వెంకటేశ్వర స్వామి, కే అర్జున్, సూరయ్య, కే. సుజాత జే విజయ ఎర్రుపాలెం మండల ఉపాధ్యాయులు జీవన బాబు, విశ్రాంత ఉపాధ్యాయులు మొండ్రు ఆశీర్వాదం పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం: మాజీ ఎంపీ నామ



**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్:** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతీ ఒక్కరూ కట్టుబడి కృషి చేయాలని బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిందని గుర్తు చేశారు. తెలంగాణ అభివృద్ధిలో అంబేద్కర్ స్ఫూర్తి కీలకమని పేర్కొంటూ, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన నూతన సచివాలయానికి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పేరు పెట్టడం, అలాగే హైదరాబాద్‌లో 125 అడుగుల ఎత్తైన అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం గర్వకారణమని తెలిపారు. అంబేద్కర్ ఆశయాలను కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో ఆచరణలో చూపించిందని చెప్పారు. రైతులకు రైతుబంధు, దళిత, బీసీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేసినట్టు వివరించారు. స్వతంత్ర భారతదేశ చరిత్రలో తొలిసారిగా దళితబంధు వంటి విప్లవాత్మక పథకాన్ని ప్రవేశపెట్టి దళిత వర్గాల ఆర్థిక పురోగతికి దోహదపడిందని తెలియజేశారు. అలాగే తెలంగాణలో బీఆర్ఎస్ హాయంలోనే అత్యధిక సంఖ్యలో గురుకుల విద్యాసంస్థలను ఏర్పాటు చేసి, దళిత బహుజన పిల్లలకు ఉచిత విద్యను అందించి, వారిని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచేలా తీర్చిదిద్దినట్లు తెలిపారు. నూతన పార్లమెంట్ భవనానికి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పేరు పెట్టాలని కేసీఆర్ ఆదేశాల మేరకు 17వ లోక్‌సభలో తన వంతు కృషి చేసినట్లు నామ నాగేశ్వరరావు వెల్లడించారు.

# కానిస్టేబుల్‌ను మింగిన బ్రిడ్జి..!



**తాండూరు, 13 ఏప్రిల్ (కెరటం న్యూస్):** నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి గుంతలో పడి ఓ పోలీస్ కానిస్టేబుల్ మృతి చెందాడు. ఈ సంఘటన సోమవారం తెల్లవారు సమయంలో జరిగింది. బ్రిడ్జి గుంతలో పడిన మృతదేశాన్ని ఎస్ఐ బయటకు తీశారు. ఈ సంఘటన బషీరాబాద్ మండలం రెడ్డిగణాపూర్‌లో విషాదం నింపింది. వివరాల్లోకి వెళితే.. గ్రామానికి చెందిన వి. నర్సింలు(30) పోలీసు శాఖలో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నాడు. హైదరాబాద్‌లో విధులు నిర్వహిస్తున్నప్పటికి చీఫ్ విప్ మహేందర్ రెడ్డికి సెక్యూరిటీగా పనిచేస్తున్నారు. ఆదివారం తాండూరులో జరిగిన భద్రేశ్వర జాతర ఉత్సవాల్లో విధులు నిర్వహించారు. తాండూరు నుంచి గ్రామానికి వెళుతుండగా మార్గమధ్యలో యాలాల మండలం లక్ష్మీనారాయణపూర్ గ్రామ సమీపంలో ఉన్న జాతీయ రహదారి బ్రిడ్జి గుంతలో ప్రమాద వశాత్తు బైకుతో పాటు పడిపోయారు. ఎవ్వరు గమనించకపోవడంతో నర్సింలు నీటినే ఊపిరి ఆడక మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న యాలాల పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఎస్ఐ విఠల్ రెడ్డి బ్రిడ్జి గుంతలోని నీటిలోకి దిగి నర్సింలు మృతదేహాన్ని వెలికి తీశారు. నర్సింలు మృతితో రెడ్డిగణాపూర్ గ్రామంలో విషాదం నిండుకుంది. నర్సింలుకు భార్య ఉంది. గత కొన్ని నెలల క్రితమే వీరికి కూతురు పుట్టి మరణించింది. తాజాగా నర్సింలు మృతి చెందడంతో కుటుంబీకులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. నర్సింలు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తాండూరులోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# డీసీ సోమిరెడ్డిని దూషించిన ఆబ్కారీ కమిషనర్‌పై చర్యలు తీసుకోండి

### మంత్రి జూపల్లిని కోరిన తెలంగాణ ఉద్యోగుల జేసీ



**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్:** ఆబ్కారీ శాఖ నిజామాబాద్ డివిజన్ డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డిని అకారణంగా దూషించిన కమిషనర్ హరికిరణ్ గారిపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ కోరింది. రాష్ట్ర ఆబ్కారీ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు గారిని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఛైర్మన్ వి.లచ్చిరెడ్డి సారథ్యంలో జేఏసీ నాయకులు కలిసి వినతిపత్రం ఇచ్చారు. డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి గత 30 ఏళ్లుగా ఆబ్కారీ శాఖలో వివిధ స్థాయిల్లో నిజాయితీగా సేవలందించారని గుర్తు చేశారు. ఇదే కాకుండా ఉత్తమ అధికారిగా గుర్తింపు పొంది ఎంతో మంది అధికారులతో ప్రశంసలు కూడా పొందన్నారు. ఇలాంటి అధికారి పట్ల కమిషనర్ వ్యవహరించిన తీరు తెలంగాణ ఉద్యోగులకు చాలా ఇబ్బంది కలిగించిం దన్నారు. కమిషనర్ హరికిరణ్ వ్యవహరించిన తీరు ఉద్యోగులను తీవ్ర అసంతృప్తికి గురిచేసిందన్నారు. సోమిరెడ్డినే కాకుండా ఇతర అధికారులు, సిబ్బంది పట్ల కూడా కమిషనర్ ఇదే వ్యవహారశైలితో వేధింపులకు గురి చేస్తున్నారని గుర్తు చేశారు.

డీసీ సోమిరెడ్డి విషయంలో కమిషనర్ వ్యవహరించిన తీరుపై తక్షణమే కమిటీని ఏర్పాటు చేసి విచారణ చేయాలని కోరారు. ఇదే కాకుండా కమిషనర్‌ను ఈ శాఖ నుంచి తప్పించడంతోనే విచారణ పారదర్శకంగా సాగుతుందన్నారు. ఉద్యోగుల ఆత్మస్థైర్యం దెబ్బతిన కుండా చూడాలని కోరారు. ఇదే కాకుండా భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలకు తావు లేకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ఘటనపై కఠినంగా వ్యవహరించడం ద్వారా ఉద్యోగులను అకారణంగా వేధిస్తే ప్రభుత్వం సహించబోదనే ఒక సందేశాన్ని, భరోసాను ఉద్యోగులకు ఇవ్వాల్సిందిగా వినవించుకుంటున్నాము.

దీనిపై మంత్రి చాలా సానుకూలంగా స్పందించినట్టుగా జేఏసీ ఛైర్మన్ వి.లచ్చిరెడ్డి, సెక్రటరీ జనరల్ వొడ్నాల రాజశేఖర్ తెలిపారు. జేఏసీ కోరిన ప్రతి అంశాన్ని పరిశీలనలోకి తీసుకోనున్నట్టుగా మంత్రి తెలిపారని చెప్పారు.

కార్యక్రమంలో జేఏసీ కో ఛైర్మన్ కె.రామకృష్ణ, నాయకులు హన్మంతరావు, పెంటయ్య, కృష్ణచైతన్య, తెలంగాణ ఎక్సైజ్ డిపార్టుమెంట్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జాటోతు హరికృష్ణ, నాయకులు ఏ.శ్రీనివాస్‌రెడ్డి, జీ.శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# గురుకులంలో టాపర్ గా గద్దల సాయితేజ్ విద్యార్థి

### అభినందించిన గ్రామస్తులు కాలేజీ యజమానం



**పెద్దవంగర, 13 ఏప్రిల్ (కెరటం న్యూస్):** పెద్దవంగర మండలం అవుతాపురం గ్రామానికి చెందిన గద్దల సాయితేజ్ హైదరాబాద్ ఉప్పల్ లో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ మరియు జూనియర్ కాలేజ్ లో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో 470 మార్కులకుగాను 466 మార్కులు సాధించి కాలేజ్ టాపర్ గా నిలిచాడు. దీని పట్ల తల్లిదండ్రులు రామకృష్ణ - రాధ , అక్క సుష్మిత , కళాశాల యాజమాన్యం, గ్రామస్తులు హర్షాతిరేకాలు వ్యక్తపరుస్తున్నారు. ఈ సందర్భంగా సాయితేజ్ మాట్లాడుతూ... భవిష్యత్ లో ఇంకా సాధించేది చాలా ఉందని, జీవితంలో అంచెలంచెలుగా ఎదగాలంటే చదువొక్కటే మార్గమని అన్నాడు. ఇంతటి ప్రతిభ కనబరిచేందుకు ప్రోత్సహించిన తల్లిదండ్రులకు, కళాశాల యజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపాడు .

# "బోధించు, సమీకరించు, పోరాడు" ..డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్


డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతి సందర్భంగా, ఆయనను మననం చేసుకుంటూ 1891 ఏప్రిల్ 14న మధ్యప్రదేశ్ లోని అనే ప్రాంతంలో రాంజీ సకుపాల్ మరియు బీమా భాయ్ దంపతులకు 14వ సంతానంగా అంబేద్కర్ జన్మించినారు. అంబేద్కర్ అసలు పేరు భీమ్ రావ్ రాంజీ సక్ పాల్. అంబేద్కర్ అనే పేరు ఆయన స్కూల్ టీచర్ పేరు. ఆయన మహా మేధావి, స్త్రీ దర్శినికుడు దళితొద్ధారకుడు రాజనీతజ్ఞుడు ప్రపంచ మానవ హక్కుల నాయకుడు, తత్వవేత్త ప్రముఖ న్యాయ నిపుణుడు, ఆర్థికవేత్త, సామాజికవేత్త, సంఘసంస్కర్త, పాత్రికేయుడు, రచయిత, ప్రొఫెసర్, ప్రభుత్వ ఉద్యోగి, రాజకీయ పార్టీ స్థాపకుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి, రాజకీయ, సామాజిక, ఆర్థిక ఉద్యమకారుడు, భారత మొదట న్యాయశాఖ మంత్రి, భారతరత్న, "బాబా సాహెబ్" గా ప్రసిద్ధి చెందిన నవభారత నిర్మాత.

11 భాషలు, 64 డిగ్రీలు, 30 మాస్టర్ డిగ్రీలు కలిగి ప్రపంచంలోనే అత్యంత మేధావిగా విశ్వవిఖ్యాతీగా పేరు గడించాడు. అనేక రచనలు చేసినారు. వందకు పైగా పుస్తకాలు రచించినాడు, ఎన్నో ఆర్టికల్స్, వందల కొద్ది ఉపన్యాసాలు ఇచ్చినాడు. 1916లో కాస్ట్ ఇన్ ఇండియా 1923లో ది ప్రాబ్లం 1936లో ఇన్హిలేషన్ ఆఫ్ క్యాస్ట్ 1939లో ఫెడరేషన్ వర్సెస్ ఫ్రీడం 1940 లో థర్డ్సన్ పాకిస్తాన్ 1943లో రనడే గాంధీ జిన్నా 1945లో ది మినిస్టర్ గాంధీ ఇన్హిలేషన్ ద అంటిస్బుల్స్ 1945లో పాకిస్తాన్ పార్టిషన్ ఆఫ్ ఇండియా 1947లో స్టేట్ అండ్ మైనార్టీస్ 1948లో యువర్ బి సుద్రాస్ 1948 లో ది అన్టాచ్బుల్స్ 1956లో ది బుద్ధ అండ్ దమ్మ 19 57లో కారాలు మార్క్స్ అండ్ బుద్ధ వంటి రచనలు ప్రముఖమైనవి, వెయిటింగ్ ఫర్ ఏ వీసా లో తన ఆత్మకథ అంబేద్కర్ తన గుండెకు తాకిన గాయాలను రాసుకున్నాడు, పాత్రికేయుడుగా 1920లో ముక్ నాయక్ మూగవారి నాయకుడిగా ఈ పత్రిక స్థాపించినాడు, 1927లో బహిష్కృత్ భారత్, 1930 జనత వంటి పత్రికలను స్థాపించినాడు, అంటరానితననికి వ్యతిరేకంగా, అస్పృశ్యత ల హక్కుల కోసం ఆలిండియా షెడ్యూల్ క్యాస్ట్ ఫెడరేషన్ మరియు ఆలిండియా డిప్రెసెడ్ క్లాస్ కాంగ్రెస్ లాంటి సంస్థలు స్థాపించి దళిత హక్కుల కొరకు పోరాటం చేసినాడు, ప్రజలందరి కోసం ఇండిపెండెంట్ లేబర్ పార్టీ ను స్థాపించాడు. అంటరానితనానికి వ్యతిరేకంగా, కులవర్గ రహిత సమాజం కోసం నిర్విరామంగా జీవితాంతం పోరాటం చేసినారు.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తండ్రి గారు బ్రిటీష్ భారతీయ సైన్యంలో సుబేదారిగా ఉద్యోగం చేస్తూ ఉద్యోగరీత్యా మహారాష్ట్ర లోనే రత్నగిరి జిల్లా అంబవ గ్రామంలో స్థిరపడ్డారు. అక్కడే అంబేద్కర్ బాల్యం విద్యాభ్యాసం కొనసాగింది. భారతదేశంలో వేల ఏండ్లుగా కొనసాగుతున్న అరాచక వర్ణవ్యవస్థ, కుల వివక్షత, మూఢనమ్మకాలు, మహిళల అంచివేత అనేక రకాలుగా వాదించబడుతున్న దళితులు బహుజనులు హక్కుల కోసం తండ్రి రాంజీ సక్ పాల్, ఆయన స్నేహితుడు వాలంగీకర్ లాంటివారు మహాత్మ జ్యోతిరావు పూలే ఉద్యమాల ప్రభావంతో అస్పృశ్య నివారణ, ఉద్యమాల ప్రభావం సహజంగానే అంబేద్కర్ పై పడింది.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్కూల్ విద్యా వ్యాసంలో అస్పృశ్యతను చవిచూశాడు, తోటి విద్యార్థులతో సమానంగా కాకుండా తరగతి గది బయట ఒక గోనపట్ట వేసుకొని టీచర్ చెప్పే పాఠాలు వినవలసిన పరిస్థితి, ఒకరోజు వారి టీచరు తరగతి గదిలోనే పిల్లలకు ఒక లెక్క చేయమని అడిగినప్పుడు ఏ విద్యార్థి ముందుకు రాలేకపోయాడు, అప్పుడు బాల అంబేద్కర్ నా లెక్క నేను చేస్తాను అని ఆ మాస్టారు చెప్పాడు, నా లెక్క చేయుచుటకు తరగతి గదిలోనే బ్లాక్ బోర్డు దగ్గరికి వెళ్లే క్రమంలో ఆ తరగతి గదిలోనే పిల్లలందరూ గగ్గోలు పెడుతూ పెద్దగా అరుపులు కేకలు వేసినారు అలా ఎందుకు చేశారు అని ఆ యొక్క టీచరు వారిని ప్రశ్నించినాడు అందుకు బదులుగా ఆ విద్యార్థులు బ్లాక్ బోర్డు వెనక మా యొక్క లంచ్ బాక్సులు ఉన్నందున ఒక అంటరాని కులానికి చెందిన అంబేద్కర్ అట్టి బాక్సులకు తాకిన యెడల మా యొక్క భోజనాలు మైల పడతాయి అని వారు సమాధానం ఇచ్చినారు, ఒక అస్పృశ్యత పిల్లవాడు ఆ బోర్డు ఎలా ముట్టుకుంటాడు అని నివారించినారు కానీ ఆరోజు ఆ తరగతి గదిలోనే ధనిక కులాల పిల్లలకు తెలియనిది ఏంటంటే ఆ తరగతి గదిలో టీచర్ చెప్పిన లెక్కనే కాదు నవ భారతదేశానికి తలరాతను మార్చే భారత రాజ్యాంగ రూపకర్త అవుతాడని.

పువ్వు పుట్టగానే పరిమళిస్తుంది అన్న నానుడి చందంగా అంబేద్కర్ బాల్యంలో స్కూల్లో అంటరానితనమును కనీసం నీళ్లు కూడా స్వతగా తాగలేని పరిస్థితి స్కూల్ అటెండర్ ఎత్తిపోస్తే దోషడుతో దాహం తీర్చుకునేవాడు, కొన్ని సందర్భాలలో నో ప్యూన్ నో వాటర్ అని అంబేద్కర్ వ్రాసుకున్నాడు. ఒకరోజు అంబేద్కర్ తన అన్న ఆనందరావు




ఊరికి వెళుతూ దారిలో దాహం వేసి గ్రామంలోని ఊరి బావి దగ్గరికి వెళ్లి మంచినీళ్లు అడగగా మీరు అంటరాని కులానికి చెందిన వారని అక్కడే ఉన్న ధనిక వర్గానికి చెందిన స్త్రీలు మురికిగుంటలో నీళ్లు తాగమని చెప్పినారు, కనీసం చిన్నపిల్లలు అని కూడా చూడలేదు, వారిని తీవ్రంగా తిట్టి కొట్టి పంపించినారు, అదేవిధంగా వారి నాన్నగారి దగ్గరకు ఊరు వెళ్ళుటకు బాడుగకు ఎడ్ల బండిని కిరాయికి మాట్లాడుకొని వెళుతున్న క్రమంలో అంబేద్కర్ మరియు ఆయన అన్న ఆనందరావు లు మహర్ కులమునకు చెందిన వారిని తెలిసి వారిని చెడుతూ బండిని వారిని నడుపుకోమని తను పక్కన నడుచుకుంటూ వస్తానని చెప్పినాడు, ఇలాంటి సంఘటనకు అంబేద్కర్ మనసు తీవ్రంగా గాయపడి నేర్చుకుంటూ ఇంటికి వెళ్లిన అంబేద్కర్ వారి అమ్మగారిని, అమ్మ మనం గుడికి వెళ్దాం అని అడిగాడు ఎందుకు అని అమ్మ అడగగా మనల్ని ఎందుకు అందరితో సమానంగా ఈ సమాజం చూడటం లేదు, ఎందుకు మనల్ని అంటరాని వారిగా చూస్తున్నారు అని దేవుని అడుగుతానని చెప్పినాడు, కానీ అంబేద్కర్ గారి అమ్మ మనం గుడికి వెళ్ళకూడదు అని చెప్పింది ఎందుకంటే దేవుడు గుడిలోకి కూడా ప్రవేశం లేదు కాబట్టి అని చెప్పింది. ఇలా అడుగడుగునా ఆకలినీ, అంటరానితనాన్ని అధిగమించిన అంబేద్కర్ అక్షరాలను ఆయుధంగా మలుచుకున్నాడు.

బాల్యంలో ఎడ్ల బండి వారు చూసిన అస్పృశ్యత నుండి బరోడా మహారాజు ప్రభుత్వంలో ఉద్యోగిగా అటెండర్ స్థాయి వారు చూపించిన అస్పృశ్యత అవమానాలను ఎన్నో భరించాడు, బరోడా మహారాజు సంస్థానంలో పనిచేస్తున్న క్రమంలో తను కిరాయి ఇల్లు దొరకక ఎన్నో కష్టాలు పడ్డాడు, చివరికి ఒక పార్సి సత్రంలో తన కులాన్ని దాచి ఒక పార్సి వేస్ట్ మెటీరియల్ వేసిన ఒక చిన్న గదిలో కిరాయికి దొరికింది. కానీ అక్కడి సత్రం వారు అంబేద్కర్ పార్సి కులస్తుడు కాదు అని తెలుసుకొని, అంటరానిక్ కులస్తుడు అని అందరూ కలిసి కర్రలు తీసుకొని అంబేద్కర్ను తిడుతూ కిరాయికి ఉన్న గదిని ఎటువంటి గడువు ఇవ్వకుండా ఉన్నపలంగా సామాన్లతోటి బయటికి గెంటి వేసినారు, అప్పుడు అంబేద్కర్ స్నేహితులు కూడా తన అంటరాని కులం కారణంగా ఎవరు ఇంటి దగ్గరకు రానివ్వలేదు, చివరకు ఒక పార్కులో కూర్చొని కొలంబియా లాంటి విశ్వవిద్యాలయంలో విద్యను అభ్యసించి ఎంతోమంది ప్రముఖ గురువుల చేత ప్రశంసలు పొంది, చివరకు భారతదేశంలో ఒక చిన్న బంట్రోతు దగ్గర కూడా తనకు విలువ లేదని కుమిలి కుమిలి ఏడ్చినాడు. అయినా మొక్కవోని ధైర్యంతో భారత సమాజం నుండి అవమానాలను భరిస్తూ అస్పృశ్యత అంటరానితనం పేదరికం అధికమించి విద్యను సోపానాలుగా చేసుకొని ప్రపంచ ప్రఖ్యాతి గాయించిన డు, 2012లో ది హిస్టరీ ఛానల్, రిలయన్స్ భాగస్వామ్యంలో అవుట్ లుక్ మ్యాగజైన్ నిర్వహించిన "ది గ్రేటెస్ట్ ఇండియన్ పోలో" లో అంబేద్కర్ మొదటి స్థానం దక్కించుకున్నాడు.

1907లో అంబేద్కర్ మెట్రిక్యులేషన్ పాసైన సందర్భంగా ఒక అంటరాని కులం నుండి ఆ రోజులలో మెట్రిక్యులేషన్ పాస్ కావడం గొప్ప సంఘటనగా భావించి, బ్రాహ్మణ వ్యతిరేక ఉద్యమ నాయకుడు ఎస్.కె బోలే అధ్యక్షతన అంబేద్కర్ ను అభినందించుటకు ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసినారు. అంబేద్కర్ తండ్రి ఆర్థిక స్థోమత కారణంగా పై చదువులు చదువుట కొరకు శివరాం జాన్సా కాంబ్లే గారి సహకారంతో బరోడా మహారాజు శ్రీ షాయోజీరావు గైక్వాడ్ నుండి నెలకు 25 రూపాయల స్కాలర్షిప్ సహాయంతో 1912లో అంబేద్కర్ బొంబాయి యూనివర్సిటీలోని విద్యను పూర్తి చేసి. ఉన్నత చదువుల కోసం అమెరికాలోనే కొలంబియా యూనివర్సిటీకి వెళ్లి 1913లో ఎంఏ పూర్తి చేసినాడు, అమెరికా వెళ్లేటప్పటికీ 15 ఏళ్ల అంబేద్కర్కి మరియు 9 ఏళ్ల రమాబాయికి వివాహం జరిపించినారు. కొలంబియా విశ్వవిద్యాలయం తర్వాత 1916 లో లండన్ లోనే లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ లో చేరి ఎనిమిది సంవత్సరాల కాలంలో పూర్తి చేయాల్సిన కోర్సును కేవలం రెండు సంవత్సరాల మూడు నెలల్లో పూర్తి చేయడం జరిగింది.



వ్యాసకర్త. ..
జెన్నీ మార్క్స
9603180464

## రాముతండాలో నీటి శుద్ధి ప్లాంట్ ఏర్పాటు



**ఇనుగుర్తి, 13 ఏప్రిల్ (కెరటం న్యూస్):** మండలంలోని రాముతండా గ్రామపంచాయతీలో నీటి ద్వారా ఏర్పడే రోగాలపై గ్రామస్థాయి అవగాహన కార్యక్రమాన్ని బాలవికాస మేనేజర్ మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు అనంతరం గ్రామంలో సురక్షితమైన మంచినీటి కోసం సుమారు 3.5 లక్షల వ్యయంతో నీటి శుద్ధి ప్లాంటును ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా బాలావికాసల మేనేజర్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ 80% రోగాలు నీటి ద్వారానే వస్తాయని మంచినీటిని (శుద్ధిచేసిన నీరు)తాగడం ద్వారా ఈ రోగాలను నియంత్రించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలవికాస కోఆర్డినేటర్ పసున్ రెడ్డి,ఫీల్డ్ కోఆర్డినేటర్ విమల్,గ్రామ సర్పంచ్ మీటు నాయక్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం ప్రియులకు అడ్డాగా ప్రభుత్వ పాఠశాలలు




**వనపర్తి, 13 ఏప్రిల్ (కెరటం న్యూస్):** చదువుల తల్లి సరస్వతి కొలువుండే పాఠశాలలో మద్యం ప్రియులకు అడ్డాగా మారింది.పెద్దమందడి మండలం గట్లకానపురం గ్రామంలో ఆదివారం రాత్రి అకతాయిలు మద్యం సేవించి కాలి మందు బాటిల్ లు దర్శనం ఇచ్చాయి.గేటు పనిచేయకపోవడంతో ఆకతాయిలు లోపలికి వెళ్లి రాత్రి పూట మద్యం సేవించి విచ్చలవిడిగా మందు సీసాలో దర్శనమిస్తున్నాయి.వీటిని చూస్తున్న ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు,పాఠశాలన పర్మిట్ రూమ అని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.గతంలో కూడా కొన్ని గ్రామలలో పాఠశాలలో కూడా ఇలా జరిగాయని వీటిని అరికట్టాలంటే అధికారులు నిఘా పెట్టి మళ్లీ పునరావృతం కాకుండా చర్యలు తీసుకొవలని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

## రోడ్డు భద్రత అవగాహన సదస్సు విజయవంతం

### 'అరైవ్ అలైవ్' కార్యక్రమంపై విశేష స్పందన




**నారాయణపేట, 13 ఏప్రిల్ (కెరటం న్యూస్):** గుండుమాల్ మండల కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించబడింది. కోస్గి పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ యువత, పెద్దలు, రిటైర్డ్ ఉద్యోగులకు రోడ్డు భద్రతపై ముఖ్య సూచనలు అందించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవడం వంటి అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. కార్యక్రమానికి గ్రామ ఉపసర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, తహసీల్దార్ భాస్కర స్వామి, వార్డు సభ్యులు హాజరయ్యారు. అలాగే గ్రామానికి చెందిన యువతీ యువకులు, మహిళలు, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, ఆసుపత్రి సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా నారాయణపేట జిల్లా ఎస్.పీ. డా. జీ. వినీత్, డి.ఎస్.పీ. లింగయ్య,నారాయణపేట సి ఐ. శివశంకర్. ఆర్.టి.ఓ. జి. మేఘా గాంధీ, సి.ఐ. సైదులు, ఎస్.ఐ. కె. బాల్ రాజ్ తదితరులు హాజరైనారు ఎస్. పి./డి. ఎస్. పి. కోస్గి సి. ఐ.ప్రసంగించి మాట్లాడుతూ వాహనాలు నడిపే ముందు సక్రమంగా తనిఖీ చేసుకోవడం, హెల్మెట్ మరియు సీటు బెల్ట్ ధరించడం, అధిక వేగం నివారించడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయకూడదని సూచించారు. అలాగే చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వకుండా జాగ్రత్త పడాలని తెలిపారు. అనంతరం గ్రామంలో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించేందుకు 11 మంది సభ్యులతో గ్రామ కమిటీని ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.




## పెన్షనర్ల బెనిఫిట్స్ ,పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి



**తొర్రూరు, 13 ఏప్రిల్ (కెరటం న్యూస్):** స్థానిక ప్రాథమిక పాఠశాల నందు టి ఎస్ యు టి ఎఫ్ మండల అధ్యక్షులు ఎండి రఫీ అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 13వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకురాలు కొండ బత్తుల రాధాదేవి టి ఎస్ యు టి ఎఫ్ పతాక ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ మరియు జిల్లా కోశాధికారి నాగ మల్లయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వము 10 సంవత్సరాలుగా ఉద్యోగ, ఉపాధ్యాయుల పట్ల నిర్లక్ష్యం వహించిందని అసంతృప్తిగా ఉన్న వారి మద్దతు కొరకు ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరిస్తామని మేనిఫెస్టోలో పెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వము ఖజానా ఖాళీగా ఉందని సమస్యలను పక్కకు పెట్టడం జరిగింది. 2024 మార్చి నుండి రిటైర్ అయిన ఉద్యోగుల బకాయిలను చెల్లించకుండా వేధించడం సరికాదన్నారు. పెన్షనర్ల బెనిఫిట్స్ మరియు పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చైతన్య, పి . ఎస్.హెచ్.ఏం శారద,యాకేందర్, సాధకా సుల్తానా, మహేందర్ ,మమత ,మహేష్, పల్లవి, చిత్రాంజలి, యాకయ్య, రంజిత్, ప్రేమ్ చందర్ రెడ్డి, రేణుక ,రోజా తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత, కమిటీలు నియమాలపై "ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక 99, రోజుల కార్యక్రమంలో భాగంగా గ్రామ సభల నిర్వహణ




**మహబూబాబాద్, 13 ఏప్రిల్ (కెరటం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టి నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని (482) గ్రామపంచాయతీలలో రోడ్డు సేఫ్టీ, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించి వాహనాలు నడపడం, డ్రంక్ అండ్ డ్రైవ్, మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదు, రోడ్ల వెంబడి ముండ్ల కంపలు, తొలగించడం, ప్రధాన కూడళ్లలో డ్రంక్ అండ్ డ్రైవ్ రోడ్డు భద్రత పై బ్యానర్లు ఫ్లెక్సీలు ప్రదర్శించడం, గ్రామస్థాయి రోడ్డు సేఫ్టీ కమిటీ ఏర్పాటు చేయడం, ప్రమాదాలు జరిగే ప్రదేశాలలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడం, సర్పంచ్ అధ్యక్షతన చైర్మన్గా గ్రామస్థాయి రోడ్ సేఫ్టీ కమిటీలను నియమించుకోవడం జరిగింది. జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, జిల్లా ఉన్నతాధికారులు కలెక్టరేట్ ప్రధాన సమావేశం మందిరంలో రోడ్ సేఫ్టీ యాక్షన్ ప్లాన్, తీసుకోవలసిన చర్యల గురించి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.